క్లుప్తంగా

లింబా(కె)లో పూజలు



మంగళహారతులతో వెళ్తున్న గ్రామస్తులు

కుంటాల: అయోధ్యలోని బాలరాముని ప్రాణప్రతిష్ఠకు ఏడాది పూర్తవడంతో మండలంలోని లింబా(కె)లో బుధవారం పూజలు చేశారు. గౌరీ, గణపతి, కలశ పూజ, రాముని విగ్రహానికి క్షీరాభిషేకం, నదీజలాలు, నెయ్యి అభిషేకం, పుష్పాభిషేకం చేశారు. మహిళలు మంగహారతులతో రాముడి విగ్రహం వద్దకు వెళ్లి పూజలు చేశారు. ఆత్మ మాజీ చైర్మన్ సవ్వి అశోక్‌రెడ్డి, ఆనందరావు పటేల్, సత్యం గిరీశ్, వీడీసీ చైర్మన్ ముత్యంరెడ్డి, దత్తురాంపటేల్, శ్రీకర్ రెడ్డి, మల్లారెడ్డి, నరేశ్, సింధే దత్తురాంపటేల్, పాల్గొన్నారు.

జప్తు చేసిన వాహనాలకు 24న వేలం

భైంసాటౌన్: వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 24న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు భైంసా ఎక్సైజ్ సీఐ నజీర్‌హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో వాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భైంసా పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు వేలం ప్రారంభమవుతుందని.. ఆసక్తి గల వారు 50శాతం ఈఎండీ చెల్లించి పాల్గొనాలని సూచించారు.

హుండీ ఆదాయం లెక్కింపు



డబ్బులు లెక్కిస్తున్న అధికారులు, చైర్మన్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దేవరకోట శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ ఇన్‌స్పెక్టర్ రంగు రవి కిషన్ ఆధ్వర్యంలో లెక్కించారు. పది నెలలకు రూ. 5,41,215 ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. ఆలయ ఈవో భూమయ్య, కదిలి ఆలయ ఈవో మాధవరావు, దేవరకోట ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్, భక్తులు ఉన్నారు.

ఆలయ కమిటీ సమావేశం

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్ గ్రామ సమీపంలో శ్రీ అక్కకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు బుధవారం సమావేశమయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల లక్ష్మణ్ అధ్యక్షతన దిల్దార్‌నగర్, ఎలగడప, సారంగపూర్ గ్రామస్తులు బ్రహ్మోత్సవాలపై చర్చించారు. నూతన సంవత్సర క్యాలెండర్ కోసం బుధవారం లక్ష్మీనరసింహాస్వామి మూల విరాట్‌ను అర్చకులు అలంకరించారు.

హెల్మెట్ ధరించాలి

భైంసాటౌన్: ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని పట్టణ ఎస్సై మహమ్మద్ గౌస్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టు వద్ద పోలీసులు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఎస్సై, పలువురు సిబ్బంది ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ అందిస్తున్న గంగారెడ్డి

మామడ: మండలంలోని పొన్కల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం గ్రామానికే చెందిన కాలగిరి గంగారెడ్డి రూ.35వేల విలువైన స్టడీ మెటీరియల్‌ను అందించారు. విద్యార్థులు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని గంగారెడ్డి సూచించారు. హెచ్ఎం మైస అరవింద్‌కుమార్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ చిక్యాల హరీశ్ కుమార్, పలువురు నాయకులు భూమేశ్వర్, రాజారెడ్డి, లింగన్న, నరేశ్‌రెడ్డి, నరేశ్, శేఖర్, నర్సారెడ్డి, మౌలానా ఉన్నారు.

హిందూ ధర్మపరిరక్షణకు కృషి చేయాలి

కుంటాల: హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ సనాతన ధర్మం వైపు అడుగులు వేయాలని రాష్ట్ర హిందూ వాహిని నాయకులు చింతపండు మహేశ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని లింబా(కె) గ్రామంలో హిందూ వాహిని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. హిందూ ఆలయాలతోపాటు గోమాత, మహిళలను రక్షించువాల్సిన బాధ్యత అందరిపైన ఉందని అన్నారు. కార్యక్రమంలో జోకులే శ్రీకాంత్, చిన్న రాజన్న, కమల్, సింధే సాయికుమార్, మహేశ్, వినాయక్, ఆకాశ్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పుష్కరఘాట్లు



అపరిశుభ్రంగా మొదటి పుష్కరఘాట్

మండలకేంద్రంలో గోదావరి నది తీరాన భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు నిర్మించిన పుష్కరఘాట్లు అధ్వానంగా మారాయి. ఎక్కడ చూసినా చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, వదేసిన దుస్తులు, పూజ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. ఇక్కడున్న ఐదు పుష్కరఘాట్ల నిర్వహణను ఆలయ సిబ్బంది గాలికొదిలేశారు. పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయని.. ఇప్పటికైనా నదీ తీరం పరిసరాలు శుభ్రం చేయాలని భక్తులు వేడుకుంటున్నారు. – బాసర



పుష్కరఘాట్ వద్ద చెత్తాచెదారం



మూడో ఘాట్ వద్ద కుప్పలుగా వ్యర్థాలు



లక్ష్మణచాంద: మల్లాపూర్‌లో పాల్గొన్న అధికారులు



భైంసారూరల్: ఎగ్గాం గ్రామసభలో..



నిర్మల్‌లో పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

కొనసాగుతున్న గ్రామసభలు



ఎల్విలో మాట్లాడుతున్న తహసీల్దార్ లింగంమూర్తి



భైంసాలోని వార్డుసభలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్

తానూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తహసీల్దార్ లింగంమూర్తి సూచించారు. బుధవారం మండలంలోని హిప్నెల్లి, ఎల్వి, బామ్నితండా, బోంద్రట్ తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల వివరాలను గ్రామసభలో చదివి విన్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ సమ్మద్, ఎంపీవో నసీరుద్దీన్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్, మునిపెల్లి, నర్సాపూర్, న్యూకంజర్, పార్‌పెల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. నాలుగు పథకాల లబ్ధిదారులను ఎంపిక చేశారు. తహసీల్దార్ జానకి, ఎంపీడీవో రాధ, ఎంపీవో అమీర్‌ఖాన్, డీటీ అబ్దుల్ అజీజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భైంసా మున్సిపాలిటీలో వార్డుసభలు..

భైంసాటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న వార్డుసభలు పట్టణంలో రెండోరోజు కొనసాగాయి. బుధవారం 19, 20, 22, 23, 24, 25, 26 వార్డులకు సంబంధించి మదీనా ఫంక్షన్‌హాల్, బోయిగల్లి సంఘం, భట్టిగల్లి మున్నూరుకాపు సంఘం, షకీల్‌గల్లి, బంగాలగల్లి, జైనులాబుద్దీన్ గల్లిల్లో సభలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ముందుగా అర్హుల జాబితా చదివి వినిపించారు. అనంతరం జాబితాలో పేర్లు లేనివారి నుంచి వార్డు అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.



దిలావర్‌పూర్ : బన్సపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న అధికారి

భైంసారూరల్: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ప్రత్యేకాధికారి గణేశ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎగ్గాం, వాటోలి, టాక్లి, మాంజ్రి, చుచుంద్, మాటేగాం, కుంసర, కోతల్‌గాం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: మండలంలోని సాంగ్వి,కంజర్, బన్సపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి 20, రైతుభరోసాకు సంబంధించి 2, నూతన రేషన్‌కార్డుల కోసం 42 దరఖాస్తులు రాగా.. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం 100కు పైగా దరఖాస్తులు అందాయి. తహసీల్దార్ బి.స్వాతి, ఎంపీడీఓ అరుణారాణి, ఎంపీఓ గోవర్ధన్, ఏపీఓ దివ్యారెడ్డి, అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

24న బాసరలో గ్రామసభ

బాసర: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈనెల 24న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల కోసం లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి గంగాసింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

నిర్మల్ మున్సిపాలిటీలో..

నిర్మల్‌టౌన్: అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అన్న కాలనీలో నిర్వహిస్తున్న వార్డు సభలో పాల్గొన్నారు. నూతన రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పరిశీలించారు. స్థానిక కౌన్సిలర్ అన్వర్ పాషా, తదితర నాయకులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ, బామ్ని(బి), రాంపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీఓ తిరుపతిరెడ్డి, మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డి, ఏడీఏ భాస్కర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో పుష్పలత, ఏవో రాంచందర్ నాయక్, ఆర్ఐ సుమలత, ఏఈఓ గణేష్, కార్యదర్శులు సంధ్యారెడ్డి, గంగాజల, నవనీత్ కుమార్ పాల్గొన్నారు.

దస్తురాబాద్: గ్రామసభల ద్వారానే అర్హులను గుర్తిస్తామని తహసీల్దార్ నవాజ్ సర్ఫరాజ్, ఎంపీడీవో రమేశ్ సూచించారు. మండలంలోని బుట్టాపూర్, పేర్కపల్లె, మున్యాల్ గ్రామపంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాను చదివి విన్పించారు. ఎంపీవో రమేశ్‌రెడ్డి, ఆర్ఐ గంగన్న, మండల వ్యవసాయాధికారులు మానస, తిరుపతి, కిరణ్, పంచాయతీ కార్యదర్శులు రంజిత్, రవీందర్, సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



పెద్దబెల్లాల్‌లో మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

కడెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టే నాలుగు పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని డీఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దబెల్లాల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. కన్నాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో అర్హుల పేర్లు జాబితాలో లేవని పలువురు గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పేర్లు రాని వాళ్ల దరఖాస్తులు మళ్లీ తీసుకోవడంతో గొడవ సద్దుమణిగింది.



ముధోల్‌లో మాట్లాడుతున్న అధికారులు

ముధోల్: మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించారు. అనంతరం పలువురి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ప్రత్యేకాధికారి శివకుమార్ తదితరులున్నారు.

ప్రతీ విద్యార్థికి అపార్ కార్డు

కుంటాల: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి అపార్ కార్డు అవసరమని మండల కోఆర్డినేటర్ దశరథ్ పేర్కొన్నారు. బుధవారం కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో అపార్ నమోదుపై అవగాహన కల్పించారు. ఆధార్ నమోదు ప్రకారం యూడైస్ ప్లస్‌లో పేరు, పుట్టినతేదీ, జెండర్ ఉంటేనే నమోదు చేయాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రారంభించిన వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడీ కార్యక్రమమని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్ ఉన్నారు.

‘ప్రజలను మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం’



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కడెం: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలతో ప్రజలను మభ్యపెడుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన గ్రామసభలు, కులగణన సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజలను ఎందుకు మాయ చేస్తుందని ప్రశ్నించారు. ఎన్ని సార్లు దరఖాస్తులు చేసుకుంటే పథకాలు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ముధోల్: మండలంలోని రాంటెక్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేసే టి.సుజాత మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. ముధోల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు బుధవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా వారు జమ చేసిన రూ.35వేలను అందజేశారు. కార్యక్రమంలో ముధోల్ సీడీపీవో సరోజిని, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తాం

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్
- జాబితాలో పేర్లు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచన



పాక్‌పట్లలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

సోన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంతోపాటు పాక్‌పట్ల, సిద్దులకుంట, జాఫ్రపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా పాక్‌పట్ల గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులుగా ఉన్నప్పటికీ జాబితాలో పేర్లు రాకుంటే దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీవో సురేశ్, ఎంపీఓ ఖలీల్ హైమద్, ఏఓ వినోద్‌కుమార్, ఏఈఓలు ఉమ మహేశ్వరి, అశోక్ కుమార్, ప్రగతి, కార్యదర్శులు నాగ చంద్రభూషణ్‌రెడ్డి, లక్ష్మణ్, రాజలింగం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



ఎల్విలో పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈవో నరేందర్

తానూరు: గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని బుధవారం మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఎంఈవో నరేందర్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు చదవుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు శంకర్, భూమన్నయాదవ్, మాధవ్‌రావ్, సుదర్శన్, రజనీకాంత్, శిరీష్‌కుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు కబడ్డీ, క్రికెట్, చెస్, బాడ్మింటన్, రన్నింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు ఎంఈవో రమణారెడ్డి తెలిపారు.

దళితబంధు తెచ్చిన చిచ్చు



ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న కాలనీవాసులు

లక్ష్మణచాంద: గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన దళితబంధు పథకంతో కులబహిష్కరణ చోటు చేసుకున్న ఘటన లక్ష్మణచాందలో చోటు చేసుకొంది. గత ప్రభుత్వం మండలకేంద్రానికి చెందిన 15 మందిని దళితబంధు పథకం కింద లబ్ధిదారులుగా గుర్తించింది. అందులో పేరు వచ్చిన పాపానికి సదరు 15 కుటుంబాలను ఎస్సీ మాల సంఘం నుంచి బహిష్కరించారు. బహిష్కరించిన కుటుంబంలో ఇటీవల ఓ వ్యక్తి మరణించాడు. అతడి అంత్యక్రియలకు వెళ్లిన మరో 11 కుటుంబాలను సైతం (మొత్తం 26 కుటుంబాలను) ఆ కులం నుంచి బహిష్కరించారు. ఇలా తమను కుల బహిష్కరణ చేయడంతో ఇబ్బంది పడుతున్నామని.. సమస్య పరిష్కరించాలని బుధవారం లక్ష్మణచాందకు వచ్చిన ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డిని 26 కుటుంబాలు కలిసి తమ గోడు వెల్లబోసుకున్నాయి. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఇరువర్గాలతో చర్చించి సమస్య పరిష్కరించాలని స్థానిక నాయకులకు సూచించారు. రాని బంధు కోసం ఆందోళన వద్దని.. అందరూ కలిసిమెలిసి ఉండాలని వారికి నచ్చజెప్పారు.

యజమానిపై కేసు

తానూరు: మైనర్ బాలుడితో పని చేయిస్తున్న కారణంగా మండలకేంద్రంలోని సందీప్ కిరాణ దుకాణ యజమానిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా పక్కా సమాచారంతో స్పెషల్ డ్రైవ్ పోలీసులు, కార్మికశాఖ ప్రత్యేకాధికారి నవీన్‌కుమార్ దుకాణంలో తనిఖీ చేసి యజమాని నూనేవార్ అశోక్‌పై కేసు నమోదు చేశారు. అనంతరం బాలుడిని తానూరులోనే ఉన్న అతని తండ్రి కొండలాద్ రాజన్నకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ఇంటి వద్ద చదివేలా చూడాలి

దస్తురాబాద్: వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున పదో తరగతి విద్యార్థులు ఇంటి వద్ద చదువుకునేలా తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంఈవో గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షరీఫ్, కోటేశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆవిష్కరణ

ముధోల్: మండలకేంద్రంలోని రబీంద్ర పాఠశాలలో బుధవారం అహల్యబాయి హోల్కర్ త్రిశత జయంతి సందర్భంగా ఆమె పేరిట నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్లు చల్లా శ్రీధర్‌రెడ్డి, పేరుమాల్లు శ్రీనివాస్, వాక్కులాభరణం శ్రీధర్ రెడ్డి, చక్రి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, చైర్మన్, డైరెక్టర్ భీంరావు దేశాయ్, పోతన్నయాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వారసంతలో దుకాణాల తొలగింపు



రోడ్డుపై దుకాణాలు తొలగిస్తున్న అధికారులు

బాసర: మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో ప్రతి బుధవారం రోడ్డుపై నిర్వహించే వారసంతతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. వస్తువుల కొనుగోలు, అమ్మకాల కోసం సుమారు 10 గ్రామాల ప్రజలు, వివిధ ప్రాంతాల చిరువ్యాపారులు ఈ సంతకు వచ్చి వెళ్తుంటారు. బుధవారం సంతకు సరైన స్థలం లేకపోవడంతో కొందరు వ్యాపారులు ప్రధాన రోడ్లపై కూరగాయలు విక్రయాలు చేపట్టగా ట్రాఫిక్ సమస్య నెలకొంది. సమాచారం అందుకున్న ఎస్సై గణేశ్ వచ్చి ప్రధాన రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దని చిరువ్యాపారులకు సూచించారు. దీంతో అక్కడి నుంచి దుకాణాలు తొలగించి సమీపంలో ఏర్పాటు చేయించారు.

పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

సోన్: మండలంలోని న్యూవెల్మల్, బొప్పారం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు బుధవారం బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులతో న్యూబొప్పారం గ్రామంలో గురుడి కాపు సంఘ భవనానికి రూ.ఐదు లక్షలు, అసంపూర్తిగా ఉన్న ఎస్సీ సంఘ భవనానికి రూ.2.5 లక్షలు, రూ. పది లక్షలతో సీసీరోడ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. న్యూవెల్మల్ గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణ పనులకు రూ.ఎనిమిది లక్షలు మంజూరు చేశామన్నారు. బీజేపీ నాయకులు రావుల రామనాథ్, మెడిసిమ్మె రాజు, సరికెల గంగన్న, అంకుల్ నాగయ్య, బీజీ రెడ్డి, అంకం శ్రీనివాస్, సాయన్న, గంగాధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డు సమస్య పరిష్కరించండి

సోన్: మండలంలోని కడ్తాల్ గ్రామంలో సర్వీసు రోడ్డు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు బుధవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆయనకు వినతిపత్రం అందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ కడ్తాల్ గ్రామం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి-44 పక్కన సర్వీసు రోడ్డు శాశ్వతంగా ఉండేలా తమతో కలిసిప పోరాడాలని హైదర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యులు శ్రీ పెల్లి సుభాశ్, జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్, కడ్తాల్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘం నాయకులు

కుభీర్: మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో బుధవారం గౌడ జన హక్కుల సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలెండర్‌ను ఆవిష్కరించారు. గౌడ జన హక్కుల సమితి జిల్లా గౌరవ అధ్యక్షుడు చేపూరి కనకాగౌడ్, నాయకులు దేవేందర్‌గౌడ్, రమేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.